
ప్రజాశక్తి

శుక్రవారం 26 జనవరి 2024 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు



నేడు జరగనున్న గణతంత్ర దినోత్సవానికి ముస్తాబైన తిరుపతి కలెక్టరేట్

ఎన్నికల బదిలీలు షురూ..!

కమిషన్ ఆదేశాలతో ప్రత్యేక కసరత్తు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీగానే

రెండు, మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తి

అధికార యంత్రాంగం అప్రమత్తం

2లో

2 లో



ఓటే వజ్రాయుధం : కలెక్టర్

ఆ ఆర్ఐ రూటే సప'రేట్'

కాళ్లు పట్టుకున్నా కనికరం లేదు

పట్టా ఉన్నా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి - తొట్టంబేడు

ఆ ఆర్ఐ రూటే సపరేట్. ఆయన చెప్పిందే వినాలి.. లేదంటే సొంత పట్టా భూమిలో ఇల్లు కట్టుకున్నా కూలదోస్తూ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. కాకులను కొట్టి గద్దలకు పంచుతున్నారన్న చందంగా పేదల పొట్టగొట్టి కబ్జాదారుల కొమ్ముకాస్తున్నారన్న విమర్శలు అతనిపై దండిగా ఉన్నాయి. కాసులు ఇస్తే పట్టా పక్కా అవుతుంది. ఇవ్వకపోతే ఒరిజినల్ పట్టా ఉన్నా నకిలీదవుతుంది. ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా ముడుపులు ఇస్తే చాలు ఎంచక్కా ఇళ్లు కట్టేసుకోవచ్చు. బాధితుల వివరాల మేరకు...

తొట్టంబేడు మండలంలోని శివనాధపురం సమీపంలో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డు కు ఆనుకొని 2 లో వి.గిరిజమ్మ వద్దురాలికి



ఆర్ఐని వేడుకొంటున్న వృద్ధురాలు

ఎన్నికల బదిలీలు షురూ..!

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో బదిలీల హడావిడి మొదలయ్యింది. అధికారయంత్రాంగంలో మార్పులు చేర్పులపై కసరత్తు చేస్తున్నారు. ప్రత్యేకించి ఎన్నికల నిర్వహణకు వీలుగా అధికార యంత్రాంగాన్ని ఎన్నికల కమిషన్ అప్రమత్తం చేసింది. ఇప్పటికే ఓటర్ల జాబితా వెలువడింది. ఇక తదుపరి చర్యల్లో భాగంగా ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అధికారులు ఒకేచోట మూడేళ్లు పనిచేస్తుంటే వారిని తక్షణం వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే పోలీసు శాఖలో బదిలీల ప్రక్రియ దాదాపు పూర్తయింది. కీలక విభాగాలైన కొన్నింటిలో మాత్రం ఈనెల 25లోపే ఈ తతంగాన్ని పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే యంత్రాంగం ఒక స్పష్టతతో ఉన్నందున నేడో రేపో కీలక కార్యులు వెలువడతాయి. ఒక విశేషం ఏమిటంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రామాణికంగానే బదిలీలు ఉంటాయి. సొంతంలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని ఎన్నికలలతో సంబంధం ఉండే అధికారుల బదిలీ తప్పనిసరి. సాధ్యమైనంత మేర ఈ రెండు, మూడు రోజుల్లోనే ఈ బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఇప్పటికే పోలీసుశాఖలో ఈ తాజా నిబంధనలకు అనుగుణంగానే గడిచిన పక్షం రోజులుగా బదిలీ ప్రక్రియ కొనసాగించారు. రేంజ్ పరిధిలో ఉన్న వారందరినీ గమనించి ఆ మేరకు ఎస్‌ఐ దగ్గర నుంచి సీఐల వరకు స్థానచలనం చేశారు. ఇప్పటికే వీరంతా తమకు కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరారు. ప్రత్యేకించి పోలీసు విభాగంలో ఎన్నికల వేళ ప్రతిసారీ ముందస్తుగానే బదిలీలు ఉంటాయి. అందుకనే ఇప్పటికే టికెట్ ఖాయమైన కొందరు అధికార పక్ష సిట్టింగులైతే సాధ్యమైనంత మేర తమకు అనుకూలురు నియోజక"వర్గంలో పోస్టింగ్ వచ్చేలా జాగ్రత్తపడే అవకాశాలున్నాయి. దీనిని అవకాశంగా తీసుకుని ఒత్తిడి చేసి ఒకవేళ పోస్టింగ్ తీసుకున్నా వారిపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా తక్షణం ఎన్నికల కమిషన్ రియాక్షన్ ఉంటుంది. అయినా అనుకూలురు వచ్చేలా పావులు కదుపుతూనే ఉన్నారు. తాజాగా కొత్త జిల్లాలకు ఈ మధ్యనే బదిలీ అయినా అటువంటి వారికీ ఒకే ప్రాంతంలో మూడేళ్ల విధుల షరతు వర్తిస్తుంది. ప్రత్యేకించి ఈ లెక్కన ఎంపీడీవోలు, తహసీల్దార్లు, జిల్లాస్థాయి అధికారులు డజన్ల సంఖ్యలో బదిలీ కావడానికి ఆస్కారం. ఉమ్మడి జిల్లాలో దాదాపు సగానికి సగం మంది తహశీల్దార్లపైన బదిలీ ప్రభావం పడుతుంది. అత్యధికంగా మూడేళ్లపాటు ఉమ్మడి జిల్లాలో పనిచేసినవారే ఎక్కువ. ఈ తరుణంలో వీరందరినీ స్థానచలనం చేస్తారు. ఎంపిడిఓల్లో కొంతమందిని ఈ మధ్యన బదిలీ చేశారు. కొందరికేమో ప్రమోషన్ ఆధారంగా బదిలీలు అయ్యాయి. ఎన్నికల విధుల్లో వీరిలో చాలామంది కొనసాగే అవకాశం ఉన్నందున బదిలీ కాబడే జాబితాలో ఎంపీడీవోల సంఖ్య అత్యధికంగానే ఉండే అవకాశాలున్నాయి. ప్రత్యేకించి కిందిస్థాయి సిబ్బంది బదిలీలేవీ పెద్దగా ఉండకపోవచ్చు.

జిల్లాస్థాయి అధికారులకు స్థానచలనమే

జిల్లాస్థాయిలో ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు బదిలీ అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. జిల్లాలో చాలాకాలం నుంచి విధులు నిర్వహిస్తున్న వారంతా సీనియర్లు కావడం, వీరందరిని ఎన్నికల విధుల్లోకి తీసుకోవాల్సి ఉన్నందున ఇక బదిలీ తప్పకపోవచ్చు అంటున్నారు. ఈ లెక్కన డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు, హౌసింగ్, సివిల్ సప్లయి, డీఈవో, జిల్లా మైనార్టీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులను బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్, సెట్విన్, మెప్మా సంబంధిత శాఖాధిపతులు బదిలీ జాబితాలో చేరే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఈ శాఖల్లో విభాగాధిపతులుగా పనిచేస్తున్న కొందరు ఇప్పటికే మూడేళ్లకు పైగా సర్వీసు పూర్తి చేసుకున్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం వీరందరినీ ఆయా ప్రాంతాల నుంచి విధిగా బదిలీ అవుతారు. ప్రత్యేకించి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు లుగా పనిచేయబోయే వారందరిని గుర్తించారు.

ఎన్నికల ఏర్పాట్లు చకచక

రాబోయే ఎన్నికల నిర్వహణకు వీలుగా ఇప్పటికే పెద్దఎత్తున చర్యలకు దిగుతున్నారు. ఎక్కడికక్కడ ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే పరిశీలించడానికి వీలుగా ప్రత్యేక ఎలక్షన్ సెల్ ఏర్పాటైంది. తమ అభ్యంతరాలు, ఫిర్యాదులను ఈ సెలుకు నివేదించాల్సి ఉంది. మరోవైపు పోలింగ్ కేంద్రాల నిర్ధారణ దాదాపు పూర్తయింది. ఇప్పుడేమో ఆయా కేంద్రాల్లో ఉన్న సౌకర్యాల మేర పూర్తిగా దష్టిపెట్టారు. విద్యుత్ సరఫరా, తక్షణం ఉన్న సౌకర్యాలు, సమకూర్చాల్సిన సౌకర్యాలు, తాగునీరు, దివ్యాంగులను నేరుగా పోలింగ్ కేంద్రాలకు రావడానికి అనువుగా ర్యాంపుల నిర్మాణం వంటి చర్యలన్నింటిపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ తాజాగా సమీక్షించింది. ప్రత్యేకించి ఎక్కడా లోపాలు తలెత్తకుండా ముందస్తుగానే జాగ్రత్తపడుతున్నారు. త్వరలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు వీలుగా తీసుకుంటున్న చర్యలపై ఉన్నత స్థాయి సమీక్ష జరుగుతుంది.



'రాచపాలెం'కు వెంకటకవి జీవిత సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

కొండవీటి వేంకటకవి సాహిత్య పీఠం, వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ కవి, సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డికి కొండవీటి వేంకటకవి సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. స్థానిక యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగిన సభకు ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వియు ప్రొఫెసరు డాక్టరు పిసి వెంకేటేశ్వర్లు మాట్లాడుతూ రైతు బిడ్డ అయిన వేంకటకవి కర్షకా అనే పద్య కావ్యంతో రచనా ప్రపంచంలోకి ప్రవేశించారని తెలిపారు. రెండు పదుల వయసు నుంచి త్రిపురనేని రామస్వామి సామాజికక విప్లవ కర్తవ్యాన్ని అంవొపుచ్చుకుని రచనలు చేశారు. హేతువాద దృక్పథంతో కవిగా, ఉపాధ్యాయుడిగా, సినీ రచయితగా, పత్రికా వ్యాసకర్తగా, బహుముఖ సాహితీ కృషి సాగించిన వేంకటకవి 106వ జయంతి జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ వేంకటకవి స్వాతంత్య్ర ఉద్యమకాలంలో అనేక పుస్తకాలు, గ్రంథాలు రచించి ప్రజలను చైతన్యం చేశారన్నారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి సమాజానికి స్ఫూర్తిదాత వేంకటకవి అని కొనియాడారు. చరిత్రకారుడైన చంద్రశేఖర్‌రెడ్డికి ఈ పురస్కారం ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రొఫెసరు రావులూరి కృష్ణకుమారి మాట్లాడుతూ మంచితనానికి మరోపేరు వేంకటకవి అని కొనియాడారు. వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, చాయా మోహన్ పాల్గొన్నారు.

వార్త తరువాయి: ఆ ఆర్‌ఐ రూటే సప'రేట్'

ఇందిరమ్మ ఇల్లు ఉంది. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఓటిఎస్ పథకం కింద రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. అయితే కొంతమంది బడా నాయకులు ఆమె ఇంటి ముందర కడగాలు తీసి ఇబ్బంది పెడుతున్నారని వారం రోజులుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయింది. సమస్య ఉందని చెప్పిన పట్టించుకోని ఆ అధికారి గురువారం మధ్యాహ్నం ఆ వైపుగా వెళుతుంటే 'నిరుపేదలు మాగోడు పట్టించు కొండి మహా ప్రభు' అంటూ వెంట పరిగెత్తారు. ఎట్టకేలకు వారిని చూసి ఆయన ఏమి పరుగులు తీస్తున్నారని హేళనగా మాట్లాడారు. డాక్యుమెంట్స్ తీసుకొని రెవెన్యూ కార్యాలయానికి రమ్మన్నారు. వద్దురాలు గిరిజమ్మ మీ దగ్గరకే వారం రోజులుగా తిరుగుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. పాత్రికేయలను చూసి ఆగిన ఆర్‌ఐ మొక్కుబడిలా బడా బాబులు ఆక్రమించిన కడగాలు తీసి ఉంటే వాటిని పూడ్చారు. ఆయన వెళ్లిన వెంటనే యథేచ్ఛగా కట్టడాలు మొదలుపెట్టారు.

మా ఇల్లు మమ్మల్ని నిర్మించుకోని మహాప్రభు

శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్ పేటకు చెందిన రుక్మిణికి 2009లో ఇందిరమ్మ హౌసింగ్ కింద రాజీవ్ నగర్ లో 335వ ఫ్లాట్ మంజూరు చేశారు. ఈమెకు ఒరిజినల్ పట్టా ఉన్నా ఆ రెవెన్యూ అధికారి ఇంటి పనులు చెయ్యనీయడం లేదు. గత మూడు నెలలుగా ఆయన చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నామని వాపోయింది. పట్టా ఉన్నా పైసలు ఇవ్వలేదని ఆమెను ఇబ్బంది పెడుతున్నారని పాత్రికేయులతో వాపోయింది.

నా ఇల్లు కూలిస్తే ప్రాణాలు తీసుకుంటా

తొట్టంబేడు మండలంలోని కొత్త కండ్రిక గ్రామానికి చెందిన ఎం. బాబు దళితుడు. గత 20 సంవత్సరాలుగా గుడిసె వేసుకుని కాపురం ఉంటున్నాడు. బడా బాబుల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్‌ఐ బాబు ఇల్లు కూల్చడానికి ప్రయత్నించాడు. దీంతో నిలువ నీడ లేక గుండెలు బాదుకున్నాడు.తన ఇల్లు కూలిస్తే తనకు చావే శరణ్యమని వాపోయాడు. కాళ్లు పట్టుకున్న కనికరించనీ ఆర్ ఐ వాళ్లని చివాట్లు పెట్టి వెళ్లిపోయాడు.

ఓటే వజ్రాయుధం : కలెక్టర్




ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఓటే వజ్రాయుధమని, 18 సంవత్సరాలు పైబడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కచ్చిపి కళాక్షేత్రం నందు నగర పాలక సంస్థ కమిషనర్, ఈ ఆర్ ఓ డి. హరిత, ఆర్ డి ఓలు, ఈ ఆర్ ఓ ల తో కలిసి 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1950 సంవత్సరంలో ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యిందని, 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు పై బడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్య మైనది ఓటు హక్కుని,ఓటు హక్కు సమాజానికి సంబంధించిదని తెలిపారు. జిల్లాలో సుమారు 53 వేల మంది 18, 19 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని, 18 సంవత్సరాలు నిండిన యువత ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. 5 మంది వయోవద్ధుల కు సన్మానం చేశారు, అనంతరం కమిషనర్ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జి యం. వి ఆర్.చంద్రమౌళి, ఆర్డీ ఓలు ఈ ఆర్ ఓ లు, ఏ.నిశాంత్ రెడ్డి, యం.కిరణ్ కుమార్, ఆర్.చంద్ర ముని, యన్.రవి శంకర్ రెడ్డి, శ్రీనివాసులు, అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ పాల్గొన్నారు.

క్యాంపస్‌లో...శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని కళాశాల ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజాస్వామ్య స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లిటరసీ క్లబ్ సమన్వయకర్త డా. సి. ఎల్. చెన్నారెడ్డి, ఓటు హక్కు విశిష్టత, భారతదేశ ఎన్నికల ప్రక్రియను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమములో పౌరశాస్త్ర అధ్యాపకులు వై. మహేశ్వరయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్ రాచగున్నేరి పంచాయతీ వైస్‌ఛైర్మన్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో వృద్ధులను సన్మానించారు.



గూడూరులో సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి విద్యార్థుల ర్యాలీని తహశీల్దార్ లీలారాణి ప్రారంభించారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. దొరవారి సత్రం తహశీల్దార్ కార్యాలయంలో వృద్ధులను తహశీల్దార్ గోపిరెడ్డి సన్మానించారు. ఆర్ఐ ప్రవీణ్‌రాయల్, సర్వేయర్ రామారావు, హెచ్ఎం రామయ్య పాల్గొన్నారు.


శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో ఓటు హక్కుపై టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఓటు ప్రజాస్వామ్యానికి జీవనాడి అని ఉద్ఘాటించారు. స్కిట్ కళాశాలను తెరిపించి ప్రతి ఏటా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల్లో 33 శాతం స్థానికేలకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. క్రికెట్‌స్టేడియం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు.

చంద్రగిరిలో తహశీల్దార్ శిరీష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సమర్థ నాయకత్వాన్ని ఎన్నుకోడానికి ఓటుహక్కు కీలకమన్నారు. సీనియర్ సిటిజన్లను రెవెన్యూ కార్యాలయంలో సత్కరించారు. ఎస్‌ఐ హిమబిందు పాల్గొన్నారు.

రైతులకుఅండగా సిపిఎం

ప్రజాశక్తి - చిల్లకూరు

భూమిలేని పేద రైతులకు అండగా ఉంటామని సిపిఎం కార్యదర్శి వి.నాగరాజు ఉద్ఘాటించారు. గురువారం చిల్లకూరు మండల పరిధిలోని హోర్డేర్ రెవెన్యూ కమ్మవారిపాలెం గ్రామం లో సర్వే నెంబర్ 742లో భూములను పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను భూమిలేని రైతులు పెంచలయ్య, వెంకటయ్య తదితరులు 11 మంది 742 సర్వేనెంబర్‌లో సాగు చేసుకుంటున్నారన్నారు. సదరు భూమిపై భూస్వాముల



కన్నుబడి పరోక్షంగా వీఆర్వో ద్వారా అభ్యంతరాలు తెలియజేస్తున్నట్లు కార్యదర్శికి తెలియజేశారు. ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేద వాళ్ళ జోలికి వెళితే భూస్వాముల్ని ఒప్పుకోబోమని హెచ్చరించారు. సిఐటియు సహాయ కార్యదర్శి ముకుంద, వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా నాయకులు ఎస్ ముత్యాలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు

టిటిడి పరిధిలోకి రాజనాలబండ ఆలయం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం వెంగలపల్లి గ్రామంలోని రాజనాలబండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని గురువారం టీటీడీ ఆధీనంలోకి తీసుకుంది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏకాంబరం ఆలయ పత్రాలను టీటీడీ డిప్యూటీ ఈవో శాంతికి అందజేశారు. ఈ ఆలయాన్ని పుంగనూరు గ్రూపు ఆలయాల పరిధిలోకి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో జనరల్ శివప్రసాద్, తహశీల్దార్ లలిత, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని బ్రహ్మానంద ఆశ్రమం నిర్వాహకుల కేశవానంద స్వామి అన్నారు. గురువారం మండలంలోని మాధవ్‌నగర్ బ్రహ్మానంద ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకుని సత్యనారాయణ స్వామి పూజ, వ్రత కల్ప జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సుధాకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, దేవరాజుల నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ టోర్నీలో

రన్నర్స్‌గా మండల విద్యార్థులు



ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరులో జరిగిన జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలలో బ్యాడ్మింటన్ టోర్నీలో వెదురుకుప్పంకు చెందిన బలిజమొండి వెంగనపల్లె సర్పంచ్ పోటుగారి లలిత భాస్కర్ కుమార్తె మోహితి, పందికుంట సిద్ధారెడ్డి కుమార్తె రమ్య, కోచ్ బాలాజీ నేతత్వంలో రన్నర్స్‌గా నిలిచారు.

ఆవలకొండలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు ఉద్యోగ అవకాశాలకు క్రీడలతోనే సాధ్యమవుతుందని అంజుమాన్ అబ్బాసియా కమిటీ అధ్యక్షుడు నియాజ్‌ఆలీ అన్నారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ ఆవలకొండలో అంజుమ్ మే కరబలా కమిటీ అధ్యక్షుడు రియాజ్‌అలీ, ప్రధాన కార్యదర్శి నజీమ్‌అలీ ఆధ్వర్యంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో ఆవలకొండకు చెందిన 7 టీములు, పాలసముద్రం మండలం కనికాపురంకి చెందిన ఒక టీంలు కలిసి పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఆవలకొండకు చెందిన కెప్టెన్ ఆదిల్ అబ్బాస్ టీమ్ విన్నర్‌గా రాణించిన వారికి ట్రోఫీతో పాటు రూ.5వేలు, రనర్స్‌గా రాణించిన కెప్టెన్ మహమ్మద్ టీమ్‌కు ట్రోఫీతో పాటు రూ.3 వేలను అందజేశారు. మౌలానా అలీ అక్బర్, యగ్బల్ హుస్సేన్, రహమత్‌అల్లి పాల్గొన్నారు.

అక్రమ మద్యం ధ్వంసం



ప్రజాశక్తి- బంగారుపాళ్యం

అక్రమ మద్యం తరలిస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని గురువారం మండలంలోని ఓటువంక వద్ద ధ్వంసం చేసినట్టు డిఎస్‌పి బాబు శ్రీధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2020 నుండి 23 వరకు అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుబడిన అక్రమ మద్యం దాదాపు 3,743 బాటల్ ధ్వంసం చేసినట్టు తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ నాగరాజ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పంలో బెంబేలెత్తించిన దొంగలు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం నడుమూరు పంచాయతీ పరిధిలోని పైనాసి, గోనుగూరు, హంసాపురం, గుడ్లకదిరేపల్లి గ్రామాలలో బోరువైర్లు దొంగతనానికి గురయ్యాయని గ్రామస్తులు కుప్పం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ తమ గ్రామ పరిధిలోని పలువురు రైతులకు చెందిన వ్యవసాయ భూములలోని బోరుబావులకు సంబంధించిన మోటారు వైర్లు దొంగతనానికి గురైనట్టు తెలిపారు. సుమారు 500మీటర్లకు పైగా వైర్లు చోరీకి జరిగినట్లు తెలిపారు. కనుక చోరీ చేస్తున్న నిందితులను పోలీసులు అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

బోర్ స్టాటర్ చోరీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: బోరు స్టాటర్ వైర్లు చోరీకి గురైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న రామనపల్లి గ్రామానికి చెందిన రైతు జి.వెంకట రమణ వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నాడు. సదరు రైతు తనకున్న రెండు ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేస్తున్నాడు. గురువారం ఉదయం బోరు వద్దకెళ్లి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు బోరు స్టార్టర్ వైర్లు చోరీ చేసినట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.20వేలు ఉంటుందని తెలిపారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మోహన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే చోరీ చేసిన వారిని పట్టుకుంటామని తెలిపారు.

ఒత్తిడి లేని చదువులు అవసరం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యార్థులకు ఒత్తిడిలేని వాతావరణంలో విలువలతో కూడిన చదువులు అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి అన్నారు. స్థానిక పీవికెఎన్ కళాశాల్లో మూడురోజుల పాటు అధ్యాపకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మూడురోజులు పాటు నైతిక విలువలపై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చామన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,AT HYDERABAD
0.S.NO.3084 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager
..Plaintiff
And
Sri Surappagari Pavan Kumar, S/o. Sri S. Subbarayudu, aged about 42 years, Occ; Business, (Distributor), Nadhakam Marketing R/o. 18-2-188/A, Ashok nagar, Opp; Devendra Theater , Tirupathi-517501Email. Id;pavansurappa@gmail.com.
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.3,18,637.71 Ps. (Rupees Three Lakh Eighteen Thousand Six Hundred Thirty Seven and Seventy One Paise only) with subsequent interest @ 2.95%% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 05-02-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff

సమస్యలు పరిష్కరించాలని

విశ్రాంత ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ప్రజాశక్తి- కుప్పం: రాష్ట్రవ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కుప్పం నియోజకవర్గ పరిధిలోని పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా పెన్షనర్స్ డిమాండ్లను తెలియజేస్తూ టెన్షన్ అసోసియేషన్ అధ్యక్షులు పీజీ సెల్వం, ప్రధాన కార్యదర్శి గణేష్ పిళ్ళై స్థానిక ఆర్డీవో, తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ జీవిత కాలం ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలు అందించి చివరి దశలో ఎలాంటి ఆసరా లేని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. అలాంటి తమకు అందవలసిన ప్రయోజనాలను ప్రభుత్వం సకాలంలో చెల్లించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE 10th ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATHI
O.E. P. NO: 89 OF 2023
ARB/MFIL/ NO.62 OF 2022

BETWEEN :
M/S MAHAVEER FINANCE INDIA LTD,
REP BY Branch Manager, Authorized Signatory,
......Petitioner/ D.Hr
AND:
M. LOKESH & 2 OTHER
.... Respondent/ J.Dr

Judgment Debtor No.2
G.RAMANJULU, S/O G.NARAYANA,
HINDU AGED ABOUT 40 YEARS,
D.NO.19-7-119/A1, GOPAL RAJU COLONY,
TIRUPATHI,

RULE 54 NOTICE TO J.Dr No.2.

Please take notice that D.Hr firm has filed the above execution petition against you for the realization of award amount by way of attaching the E.P. schedule property and the above case is posted on dt. 02-02-2024 at 10-30 am. you are here by called/informed that, treat this publication, as notice, to raise your objections if any either personally or through advocate, other wise the court will pass adverse orders in your absence.

G. RAJESH BABU, ML
ADVOCATE, PH-94401-33217

ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన కరువు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన కరువైంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ మహేంద్ర రెడ్డి సోషల్ మీడియాలో బుధవారం రాత్రి 10 గంటలకు పోస్ట్ పెట్టారు. దీనిపై ప్రజాశక్తి విచారించగా కనీసం సిబ్బందికి కూడా సమాచారం లేదని తెలిసింది. కాగా మధ్యాహ్నం కంటి వైద్య నిపుణులు సబ్‌స్టేషన్‌లోని చిన్న గదిలో వైద్యశిబిరం నిర్వహించగా ప్రజల నుంచి స్పందన కరువైంది. దీనిపై విచారించేందుకు ట్రాన్స్కో ఏఈ మహేంద్ర రెడ్డిని చరవాణి ద్వారా ప్రయత్నించగా అందుబాటులో లేరు. ప్రచారలోపం కారణంగా స్పందన కరువైందని తెలుస్తోంది.

135వ రోజుకు డెయిరీ కార్మికుల దీక్షలు



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ కలెక్టరేట్ ఎదుట విజయ సహకార డెయిరీ కార్మికులు చేపట్టిన రిలేదీక్ష గురువారానికి 135వ రోజుకు చేరుకుంది. తమ పెండింగ్ వేతనాలు చెల్లించేంత వరకు దీక్షలను కొనసాగిస్తామని డెయిరీ కార్మికులు తెలిపారు. ప్రభుత్వ స్పందించి తమ పెండింగ్ వేతనాలను చెల్లించాలని యూనియన్ నేతలు కోరారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంజునాథ్ రెడ్డి



ప్రజాశక్తి - రామకుప్పం: చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శిగా రామకుప్పం మండలానికి చెందిన మంజునాథరెడ్డిని నియమిస్తూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు భరత్ నియామకపత్రం గురువారం అందజేశారు. మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం తో ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ అభివద్ధికి శాయ శక్తుల కషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు రెడ్డప్ప, మిధున్ రెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు.

'విఎన్ఆర్' విస్తృత ప్రచారం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇంటింటా ప్రచారంలో భాగంగా గురువారం చిత్తూరు నియోజకవర్గ అభ్యర్థి విజయానందరెడ్డి గుడిపాల మండలం చీలాపల్లి, రాసనపల్లిలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపే ధ్యేయంగా ఇంటింటా వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో విజయం తమదేనన్న ధీమా వ్యక్తం చేశారు.

ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి- గుడిపల్లి: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎన్నుకున్నందుకు ఆసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ అసోసియేషన్‌లో 300లపై చిలుకు కాలేజీలు సభ్యత్వం కలిగి ఉన్నాయని, ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యాప్రమాణాలు, విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడంలో సూచనలు సలహాలు అందిస్తోందని తెలిపారు.

వేలంలో రూ.1,43,000లు ఆదాయం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వివిధ అక్రమ మద్యం తరలిస్తున్న పట్టుబడిన వాహనాలను గురువారం వేలం వేగా లక్ష 43 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్టు డిఎస్పి బాబు శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి పట్టుబడిన వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయడం జరిగిందని, వీటివలన ప్రభుత్వానికి లక్ష 43 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్టు తెలిపారు. సిఐ నాగరాజు, పోలీస్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

పిడికి సిఐటియు వినతి
30,31న 'వంటావార్పు'ను జయప్రదం చేయండి
యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపు



డిఆర్‌డిఏ పీడీకి వినతిపత్రం ఇస్తున్న వీవోఏల సంఘం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వీవోఏల మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వీవోల మెర్జింగ్ ఆపాలని గురువారం డిఆర్‌డిఏ పీడీ తులసికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఏపీ వెలుగు వీవోఏ యానిమేటర్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా అధ్యక్షులు జీను రాజశేఖర్, జిల్లా కార్యదర్శి పి.నాగరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలం కావడంతో ఈనెల 30, 31 రాష్ట్ర రాజధాని విజయవాడలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈకార్యక్రమంలో జిల్లాలోని వీవోఏలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీకి భిన్నంగా మూడు సంవత్సరాల సర్వీస్ దాటిన స్థానంలో కొత్తవారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గమన్నారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న వీవోలను వారి కుటుంబాలను వీధుల పాలుచేసే సర్క్యులర్ వెంటనే రద్దుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్‌లోని మహిళా సాధికార సంస్థలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీవోఏలతో ప్రభుత్వాలు ఏళ్లతరబడి వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని, లక్షలాది మంది పేద మహిళలని కూడగట్టి చైతన్యపరిచి పొదుపు సంఘాల ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను నిరంతరం శ్రద్ధతో చేస్తున్న వీవోఏలా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరాదరణకు గురవుతున్నారని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి ప్రజలు కొనుగోలు శక్తి పెంచాల్సిన ప్రభుత్వాలు ఉన్న ఉపాధిని ఎసరు పెట్టడం అభివద్ధి అని ప్రశ్నించారు.

టెక్ మహేంద్రకు 106 మంది ఎంపిక



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 12వ తేదీన టెక్ మహేంద్ర నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో విజయం డిగ్రీ విద్యార్థులు 106మంది ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో టైప్ స్కిలింగ్, గ్రూప్ డిస్కెస్స్, ఆపరేషన్స్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ పక్రియ ద్వారా నిర్వహించిన ఎంపికల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వార్షికవేతనం రూ.2,40,000లు అందించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను తేజోమూర్తి, అధ్యాపక బృందం ఎపిఐటిఏ ప్రతినిధి లక్ష్మీప్రసాద్ అభినందించారు.

'నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి'

ప్రజాశక్తి- యాదమరి: వైద్య సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని యాదమరి వైద్యాధికారిని డాక్టర్ సురేఖ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్రస్థాయి సిబ్బంది నెలవారి సమావేశం సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారిని డాక్టర్ సురేఖ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో చేస్తున్న పనికి తగ్గట్టు ఆ నివేదికలను సకాలంలో ఆన్‌లైన్‌లో అప్డేట్ చేస్తేనే పని పూర్తి చేయాలన్నారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గర్భవతులు నమోదు, జననాలు తదితరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయాలన్నారు. సూపర్వైజర్లు అనసూయమ్మ, లక్ష్మీపతి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'జగన్ బీసీలను నమ్మించి మోసగించాడు'

ప్రజాశక్తి- ఐరాల: పూతలపట్టు మండలం, ఎం.బండపల్లె గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంకు హాజరైన పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్‌కు ఎంబండపల్లె వద్ద ఘనస్వాగతం లభించింది. అక్కడి నుండి భారీ ర్యాలీగా సభావేదిక వద్దకు చేరుకున్నారు. మండల నాయకులతో కలిసి డాక్టర్ జ్యోతిరావుపూలే, ఎన్టీఆర్, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఏపి రాష్ట్రంలో బీసీలకు చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికలకు ముందు బీసీలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి గురించి పట్టించుకోకపోగా ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ, పోలీసుల చేత కేసులు పెట్టిస్తూ బీసీల గొంతు నొక్కే ప్రయత్నం చేశారన్నారు. బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని తెలిపారు. బీసీల సమగ్రాభివద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు.

టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర

కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉమేష్ రావు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన డాక్టర్ ఎం. ఉమేష్ రావును నియ మించారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నా యుడు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమి ంచబడిన ఉమేష్ రావును పలువురు అభినం దించడంతో పాటు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఉమేష్ రావు మాట్లాడుతూ బీసీలు అందరూ టీడీపీతోనే ఉంటారన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశానుసారం బీసీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించి నం దుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నాయక త్వం లో పార్టీని బలోపేతం చేయడానికి క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా పనిచేస్తానన్నారు. తనకు అప్పగిం చిన బాధ్యతలను చిత్తశుద్ధితో పూర్తిచేస్తానని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అత్తాకోడలు మృతి

ప్రజాశక్తి-పిచ్చాటూరు: పిచ్చాటూరుకు చెందిన బుక్‌స్టోర్ యజమాని ఉమాశంకర్ గుప్త శంకర్‌శెట్టి సతీమణి లీలారాణి, కోడలు విజయలు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. గురువారం ఉదయం శంకర్‌శెట్టి అతని భార్య లీలారాణి, చిన్న కుమారుడు వినోద్ కోడలు విజయను, మనవళ్ళతో కలిసి కంచి నుండి బెంగుళూరు బయలుదేరారు. మార్గమధ్యంలో రాయవేలూరుకు 10కిలో మీటర్ల దూరంలో కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో శంకర్‌శెట్టి భార్య లీలారాణి అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం వేలూరు నరువ్య ఆసుపత్రికి తరలించారు. కోడలు విజయను ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. శంకర్‌శెట్టి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. అతని కుమారుడు వినోద్ చేయి విరిగినట్లు సమాచారం. పిల్లలు ఇద్దరు స్వల్ప గాయా లతో బయటపడ్డారని తెలిసింది. పిచ్చాటూరు టౌన్ లో సుమారు 40 ఏళ్లుగా బుక్ స్టోర్ నడుపుతూ స్థాని కంగా అందరికీ పరిచయమైన శంకర్‌శెట్టి కుటుంబ స భ్యులు రోడ్డు ప్రమాదంలో హఠన్మరణం చెందడం ప ట్ల పిచ్చాటూరు వ్యాపార సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. శంకర్ శెట్టి, వినోద్‌లు త్వరగా కోలు కోవాలని, అతని భార్య, కోడలు మృతికి ప్రగాఢ సంతా పం తెలుపుతున్నట్లు వ్యాపారులు ప్రకటించారు.

హత్య కేసులో ముద్దాయికి

యావజ్జీవ కారాగార శిక్ష

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: హత్య కేసులో ముద్దాయికి గురువారం యావజ్జీవ కారాగార శిక్ష పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌కు కోర్టు యావజ్జీవ కారాగారశిక్ష విధించింది.

వైసీపీలో భగ్గుమన్న వర్గ విభేదాలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండల వైసీపీ నేతల మధ్య వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. గురువారం తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన పరిచయ సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం జరగనున్న నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముందుగా ఆహ్వానించేందుకు ఎంపీ సమాయత్తమైయ్యారు. ఈ నేపథ్యంలో అప్పటికే మండల కన్వీనర్ విద్యానాథరెడ్డిని వ్యతిరేకిస్తున్న మరో వర్గం కన్వీనర్ అక్కడి రాగానే మరో వర్గం సమావేశాన్ని బహిష్కరించారు.

బాధిత కుటుంబానికి 'సిపాయి భరోసా'

ప్రజాశక్తి-ఏర్పేడు: ఇటీవల మండలంలోని పాతవీరాపురం గ్రామంలో మరణించిన కొంగర మునిరెడ్డికి సిపాయి ట్రస్టు ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునిరత్నంరెడ్డి, కొంగర దాము, పాత వీరాపురం సర్పంచ్ పాతగుంట మంజుల, మాజీ మండల అధ్యక్షులు గురవారెడ్డి, శ్రీకాళహస్తి మునిరత్నంరెడ్డి, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఎంతో సంతృప్తి

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ధనంజయ రెడ్డి





ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ విభాగంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించడం సంతృప్తినిచ్చిందని ఈఈ పల్లం ధనంజయరెడ్డి తెలిపారు. ఈ నెల 31న ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో 36 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశానని వెల్లడించారు. వైద్యరంగంలో వైద్యులతో పాటు టెక్నికల్, ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. జిల్లాలోని ఆసుపత్రుల నిర్మాణం, ఆయా ఆసుపత్రులకు అవసరమైన ఔషదాలు, పరికరాలు పంపిణీలో ఎపిఎంఎస్ఐడిసి కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. రోగులు, వారి సహాయకులు, వైద్యులు, నర్సులు,. సాంకేతిక సిబ్బంది, ఆసుపత్రిలోని అని రకాల సిబ్బంది అవసరాలు, వారికి అవసరమైన పరికరాలు సమకూర్చడంలో కీలకంగా వ్యవహరించే విభాగంలో పని చేస్తూ నిజాయితీగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తూ అందరి మన్ననలను పొందడం సంతోషంగా ఉందన్నారు. తన కుటుంబం యోగక్షేమాలకంటే ఆసుపత్రుల నిర్వాహణ, రోగులు, వైద్యులు, సిబ్బందికి అవసరమైన వసతుల కల్పనలోనే ఎక్కువ సంతృప్తి చెందానన్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు స్వీకరించడం తనలో బాధ్యతను మరింత పెంచిందన్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా కెవి పల్లి మండలం చినేపల్లి గ్రామంలో పి.నారాయణరెడ్డి, కృష్ణమ్మ దంపతులకు 1963లో రెండో సంతానంగా జన్మించారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆయన కరువు ప్రాంతమైన పడమటి మండలాల్లో చదువే జీవిత గమనమని పెద్దల మాటను తూ.చ తప్పకుండా పాటించి, ఉన్నత చదువులు చదివారు. 10వ తరగతి వరకు సొంత మండలంలోనే చదువు పూర్తి చేశాను. ఇంటర్మీడియట్ పీలేరులో పూర్తి చేశారు. బిటెక్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, 1988లో హెల్త్ కార్పొరేషన్ విభాగంలో ఏఈగా విధుల్లో చేరారు. 1997నుంచి కుప్పం, ఆదోని, చిత్తూరు, హైదరాబాదుల్లో విధులు నిర్వహించారు. 2009లో డిఈగా ఉద్యోగోన్నతి పొంది తిరుపతిలో విధులు నిర్వహించారు. 2018లో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరుగా ఉద్యోగోన్నతి పొంది, తిరుపతి ఆరోగ్య శాఖలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌళిక వసతుల సదుపాయాల అభివృద్ధి సంస్థ ఈఈ బాధ్యతల్లో ఉన్నారు. తమ సొంతూరులో బిఈడి చేసిన మొదటి వ్యక్తి రామ్ ప్రసాద్ వద్ద చిన్నతనంలో ట్యూషన్‌కు వెళ్లేవాడిని, లెక్కల్లో మంచి ప్రతిభ చూపేవాడినని, దాన్ని చూసి ఆయన ప్రోత్సహించారని గుర్తు చేశారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను సమూలంగా మార్చి, పేదవారికీ ఆధునిక వైద్యసేవలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి బాగుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అంతటా ఉన్న ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ సేవలకు జీవం పోసేందుకు సమగ్రమైన పథకాన్ని ప్రారంభించి, వినూత్నమైన, ఆదునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ప్రస్తుతం దృష్టి సారించామన్నారు. వైద్యకళాశాలలు, అనుబంధ సంస్థలను పటిష్టపరిచేందుకు నవీనకరణ ద్వారా 600 పడకల సదుపాయాలు గల ఆసపత్రిని సుమారు 100 కోట్ల రూపాయలతో టిటిడి ఆధ్వర్యంలో శ్రీబాలాజీ ఆంకాలజీ ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి, శ్రీపద్మావతి మహిళా మెడికల్ కళాశాల భవన సామర్థ్యం పెంచేందుకు ప్రణాళికలు నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలో పిహెచ్‌సి సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు ఆధునీకరించేందుకు వంద కోట్ల పనులు చేపట్టామన్నారు. శ్రీపద్మావతి ఆసుపత్రికి సంబంధించి 400 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కరోనా సమయంలో అత్యవసర సమయానికి తన వంతు సాయం అందించడం ఆత్మసంతృప్తిని ఇచ్చింది. రాయలసీమకే తలమానికమైన రుయా ఆసుపత్రి రూపురేఖలు మార్చడంలో అక్కడి వైద్య అధికారులు, వైద్యులు, సిబ్బంది సహకారం మరవులేనిది. సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

టిటిడి కొత్త నిబంధనలు మార్చాలి

రేపు పరిపాలనా భవనం వద్ద మహా ధర్నా



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: టీటీడీ ఎఫ్ఎంఎస్, హెల్త్ విభాగాలలో హౌస్ కీపింగ్ టెండర్లలో కార్మికులను తొలగించడానికి పెట్టిన కొత్త నిబంధనలు రద్దు చేయాలని కోరుతూ జనవరి 28వ తేదీ టీటీడీ పరిపాలన భవనం వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. సుబ్రమణ్యం తెలిపారు. యశోద నగర్ లోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు కొత్త నిబంధనలు ప్రకారం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని టిటిడి యాజమాన్యం నిర్ణయం చేసిందన్నారు. 45 సంవత్సరాలలోపు ఉన్న వారిని మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని, ఆపై వయస్సున్న వారిని తొలగించాలని, 30 శాతం మంది మహిళలను, 70 శాతం మంది మగవారిని విధుల్లోకి తీసుకోవాలని కొత్త నిబంధనలు పెట్టినట్టు తెలిపారు. శానిటేషన్ సర్టిఫికెట్ ఉన్న వారిని మాత్రమే సూపర్వైజర్లుగా తీసుకోవాలని మరొక నిబంధన పెట్టడం వల్ల కార్మికులు, సూపర్వైజర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొత్త నిబంధనలు రద్దు చేయకపోతే ఏళ్ల తరబడి పని చేస్తున్న దాదాపు ఆరు వేల మంది పనులు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలు రద్దు చేయాలని కోరుతూ ఈనెల 28వ తేదీ టిటిడి పరిపాల భవనం వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 29వ తేదీ జరిగే పాలక మండలి సమావేశంలో కొత్త నిబంధనలు రద్దు కోసం తీర్మానం చేయకపోతే ,కార్మికులు విధులు బహిష్కరించడానికి సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ రఘు, నాయకులు రవి, సిద్దు,చిరంజీవి,ప్రకాష్, కేశవులు పాల్గొన్నారు.

అధ్యయనంతోనే పోటీ పరీక్షల్లో విజయం : ఎంఎల్‌సి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్ సమగ్ర అధ్యయనం ద్వారానే పోటీ పరీక్షల్లో విజయం సాధించగలరని ఎమ్మెల్సీ, పోటీ పరీక్షల నిపుణులు కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ , యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్స్, డివైఇఓ పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు వేమన విజ్ఞాన కేంద్రం లో గురువారం నిర్వహించారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలు ఎలా ప్రిపేర్ అవ్వాలో సూచనలు, సలహాలు చెప్పారు. పోస్టులు తక్కువగా వేలల్లో ఉంటే , అభ్యర్థులు ఎక్కువగా లక్షల్లో ఉన్నారని, ఇలాంటి పరిస్థితి లో అభ్యర్థులు ఎంతో అవగహన పెంచుకొని అన్ని విషయాలపై పట్టు సాధించాలని అన్నారు. అనంతరం గ్రూప్ -2 మెటీరియల్ ఆధునిక భారత దేశ చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించి, ఉచితంగా అందజేశారు. నారాయణ కోచింగ్ కేంద్రం నారాయణ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో లో నిరుద్యోగ అభ్యర్థులు ఎంతో చాకచక్యంగా పట్టుదల తో పోస్ట్ కొట్టేందుకు ముందుండాలన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ముత్యాలరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

భక్తుల సేవే భగవంతుని సేవ : సిఇఒ

ప్రజాశక్తి - తిరుపతి సిటి తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను భగవంతుడితో సమానంగా చూడాలని, వారితో గౌరవ మర్యాదలతో వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని శ్రీ లక్ష్మి శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్(ఎస్ఎల్ఎస్ఎంపిసి) సీఈవో శేషశైలేంద్ర కోరారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ, స్విమ్స్‌లోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 137 మంది సిబ్బందికి గురువారం తిరుపతిలోని శ్వేత భవనంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. టీటీడీలోని వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అప్పటి ఈవో జవహర్ రెడ్డి, ప్రస్తుత ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఉద్యోగులకు చట్టబద్ధంగా అన్ని ప్రయోజనాలు కల్పించామని తెలియజేశారు. కార్పొరేషన్‌లో దాదాపు 6800 మంది ఉద్యోగులు ఉన్నారని, టీటీడీ ఉన్నంతవరకు ఈ సంస్థ ఉంటుందని వివరించారు. కార్పొరేషన్ ఉద్యోగులు నిబద్ధతతో, మరింత బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు.పిఆర్ఒ డాక్టర్ టి.రవి, ఎపిఆర్ఒ నీలిమ, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు.

'కుంభమేళాలో కొత్త రాజ్యాంగం'

ప్రజాశక్తి - క్యాంపస్: ఇస్లామిక్ దేశాల్లో వలే మన దేశంలోనూ మత విలువల ఆధారంగా ప్రత్యామ్నాయ రాజ్యాంగం రాబోతోందని పౌరహక్కుల నేత, సామాజిక శాస్త్రాల విశ్లేషకులు ప్రొఫెసర్ జి. హరగోపాల్ హెచ్చరించారు. అలహాబాద్‌లో కుంభమేళాలో ఇప్పటికే రాజ్యాంగం తయారైందని, 2024 ఎన్నికల తరువాత దానికి మద్దతు లభిస్తే అది అమలులోకి వస్తుందని అన్నారు.తిరుపతిలోని ఎస్వీ యూనిర్సిటీ సెనెట్ హాల్ లో 'రాజ్యాంగం-నైతికత' అంశంపై పౌరచైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం ఉదయం వేదిక గౌరవాధ్యక్షులు రాఘవ శర్మ అధ్యక్షతన సదస్సు జరిగింది.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పుత్తూరు పట్టణ బస్టాండు ఆవరణంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో 350మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రశాంతి, కోనేటి రవిరాజు, బొద్దులూరు బాబు, రామ్మోహన్‌వర్మ, లోకనాథనాయుడు డాక్టర్ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డిని గెలిపించండి: రిషితారెడ్డి



ఇంటింటి పర్యటనలో రిషితారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తిరూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి రిషితారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని సుబ్బానాయుడు కండ్రిగ వెంకటాపురం గ్రామంలో 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బత్తిరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి, నాయకులు దొరైరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆరోగ్య భవనం ప్రారంభం



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నారాయణవనం: నారాయణవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, నాయకులు సొరకాయలు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది: ఎంఈఓ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో

ప్రజాశక్తి-క్యాంపస్: ఉపాధ్యాయ వృత్తి ఎంత విలువలతో కూడినదని, ఉన్నతమైనదని చంద్రగిరి ఎంఈఓ లలితకుమారి పేర్కొన్నారు. ఎస్వీయూలోని హ్యూమన్ డెవెలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, హోం సైన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను గురువారం ప్రకాశం భవనంలోని ఎకనామెట్రిక్స్ సెమినార్ హాల్లో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆచార్య మంజుల, డాక్టర్ స్వరూపరాణి, అనురాధ, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి వన్‌టౌన్ సీఐగా నరసింహారావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐగా నరసింహారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేస్తున్న అంజుయాదవ్ బదిలీపై తిరుపతి ట్రాఫిక్‌కి వెళ్లారు. ఆమె స్థానంలో రాజంపేట సీఐగా పనిచేస్తున్న నరసింహారావు వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

తొట్టంబేడు సిఐగా శ్రీహరి

ప్రజాశక్తి-తొట్టంబేడు: తొట్టంబేడు సిఐగా శ్రీహరి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఏర్పేడు సిఐగా పనిచేస్తూ బదిలీలో భాగంగా బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ సీఐగా వచ్చారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత విలువైంది: కలెక్టర్



సభనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



గాంధీ విగ్రహం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ



తిరుపతి మంగళం: శ్రీరామ కళాశాలలో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అతి విలువైనదని, ఓటర్ల నమోదుతో పాటు వారిలో చైతన్యం కల్పించేందుకు ఓటర్ల దినోత్సవం చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చిత్తూరులోని గాంధీ సర్కిల్ వద్ద ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వైరిశాంత్ రెడ్డితో కలిసి ప్రారంభించి, గాంధీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొని, ప్రతిజ్ఞ చేయించి నాగయ్య కళాక్షేత్రం వరకు ర్యాలీని నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అది విలువైనదని అర్హత ఉన్న వారందరూ ఓట్లు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవగాహన కల్పించడం చాలా అవసరమని దాని ద్వారా చైతన్యం రావడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా రానున్న ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచేందుకు విస్తత ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. జెసి పి.శ్రీనివాసులు, ఆర్‌డిఓ చిన్నయ్య, డిఆర్‌డిఏ పీడీ తులసి, డిఈవో విజయేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ సెల్, జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతావనిలో తనకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే మార్గం ఓటు అన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్‌కుమార్ రెడ్డి, జాతీయ సేవా విభాగం ఆఫీసర్ ఎస్.చక్రిశ్రీధర్, ప్రోగ్రాం కన్వీనర్ జామీల పాల్గొన్నారు.

ఓజిలి: మండల కేంద్రంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను శాలువాతో సన్మానించి, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీటీ మధుసూదన్‌రాజు, వీఆర్వోలు దిలీప్‌కుమార్, కస్తూరయ్య, మస్తానయ్య పాల్గొన్నారు.

రామచంద్రపురం: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలని తహశీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని రెవెన్యూ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహశీల్దార్ చిన్నవెంకటేశ్వర్లు, ఎస్ఐ గిరిబాబు, డీటీ పునీతారాణి, ఆర్ఐ కృష్ణమ్మ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

పాకాల: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం పాకాలలో తహశీల్దార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిటి పరదేశి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓలు రవి, యుగంధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేవిబిపురం: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం తహశీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓటు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రయ్య, ఎంఈవో లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరుటౌన్: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నరసింహులు, శ్రీనివాసులు, దేవకి, మురళీమోహన్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో గురువారం డీటీ చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలహరి, ఎంఈవో రవీంద్రనాథ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గంగాధరనెల్లూరు కేంద్రంలో డిప్యూటీ కలెక్టర్ భవాని ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఇన్బనాథన్, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో సుధాకర్, డిటీ తులసీరామ్, ఎంఈఓ ఆంజనేయులుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంతబైలులో ప్రార్థన సమయంలో విద్యార్థుల చేత హెచ్‌ఎం లోకనాథం ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.

పలమనేరు: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. పలమనేరు సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుప్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

కుప్పం: పట్టణ కేంద్రంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆర్‌డీవో, తహశీల్దార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని రాచగున్నేరి పంచాయతీ వైస్ సర్పంచ్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా జరిగింది. సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు.

సదుం: జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని సదుంలో వెలుగు ఏపిఎం హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఓటు హక్కు పైన, ఓటు వినియోగం పై అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిసిలు మధుసూదన్ రెడ్డి, రమేష్‌బాబు, భానుకుమార్, సుజాత పాల్గొన్నారు.

సోమల: జాతీయ ఓటర్ల దినోత్సవం మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించి ఓటు ఆవశ్యకత ఓటు వేయడం వల్ల దేశానికి రాష్ట్రానికి మనకు కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు సవివరంగా వివరించారు. జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా బస్టాండ్ కూడలిలో నినాదాలు చేస్తూ ఓటర్ల దినోత్సవం పై అవగాహన ప్రజలకు కల్పించారు.

మంత్రి కాణిపాకంలో ప్రమాణం చేస్తే సొమ్ము వదిలేస్తా..:భువనేశ్వరి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కౌన్సిలర్ భువనేశ్వరి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంత్రి ఆర్కే రోజా తన సోదరుడు కుమారస్వామిరెడ్డి అనుచరుడు సత్య ద్వారా మున్సిపల్ చైర్మన్ పదవి కోసం డబ్బులు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తే ఆ డబ్బులు వదిలేసుకుంటానని పుత్తూరు మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పటి నుండి రాజకీయాల్లో కొనసాగుతున్నమని, ప్రస్తుతం సీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీలో ఉంటున్నామని ఎన్నడూ వేరో పార్టీకి వెళ్లడం జరగలేదన్నారు. పదవి కోసం డబ్బులు తీసుకుని టిడిపి పార్టీతో చేయి కలిపి మంత్రి రోజాపై అసత్య ఆరోపణలు చేస్తున్నామనడం భావ్యం కాదన్నారు. ఆధారాలతో మాట్లాడాలని తనపై ఆరోపణలు చేసిన వారికి సూచిస్తున్నానన్నారు. రూ.40లక్షలకు గాను రూ.13లక్షలు ఇచ్చారని, మిగిలిన రూ.27లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవి కోసం కాకపోతే అప్పు తీసుకువచ్చి ఇంత డబ్బు వ్యక్తిగత అవసరాలకు ఏ షూరిటీ లేకుండా ఎందుకు ఇస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. సత్య అనే వ్యక్తి తన వద్ద నుండి డబ్బులు రూ.40లక్షలు తీసుకున్నట్టుగా ఒప్పుకున్నాడన్నారు. మీడియా ముందు మాత్రం తన వ్యక్తిగత అవసరాలకు తీసుకున్నట్టుగా చెప్పడం దారుణమన్నారు. వెంటనే తనకు రావలసిన నగదును చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, చరణ్ పాల్గొన్నారు.

టీడీపీ నేత మృతికి నివాళి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: టీడీపీ నేత సుబ్రమణ్యం నాయుడు గురువారం ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న సత్యవేడు టీడీపీ నేత జెడీ రాజశేఖర్ ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ 10,13,15, తిరుపతి ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 2కె రన్ మహతీ ఆడిటోరియం నుంచి మహిళా విశ్వవిద్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజని, ఏ.పి.పర్యాటకం రీజెనల్ డైరెక్టర్ డా. రమణ ప్రసాద్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య కాత్యాయని, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి, డా.శిరీష, డా.సుజాత, డా.యువశ్రీ పాల్గొన్నారు.



ర్యాలీ చేపుతున్న విద్యార్థులు, అధికారులు

కమీషన్ కోసమే భవనాల నిర్మాణం: చినబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీవారి భక్తులకు ఎంతో ఉపయోగంగా ఉన్న తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలోని రెండు, మూడవ సత్రాలను కూల్చి కమీషన్ కోసం శ్రీపాదం, అచ్యుతం భవనాలను నిర్మించ తలపెట్టారని టిడిపి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ రూ.418కోట్లతో నూతన భవనాలను నిర్మించడానికి ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల భూమి పూజ చేశారన్నారు. అయితే కేవలం పాత సత్రాలు నిర్మించి 60ఏళు మాత్రమే గడిచిందని, ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయ భవనం నిర్మించి దాదాపు 137 సంవత్సరాలు అయిందన్నారు. 137 సంవత్సరాలుగా ఎంతో నాణ్యమైన


సత్రాల ఫొటోలను చూపుతున్న శంకర్ నారాయణ

నిర్మాణంగా ఎస్పి కార్యాలయ భవనం ఉందన్నారు. ఆ రెండు సత్రాల భవనాలు ప్రమాదమని ఏ నిపుణులు సూచించారో ప్రజలకు చెప్పాలని కరుణాకర్‌రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. టీటీడీ వార్షిక బడ్జెట్లో ఇంజనీరింగ్ శాఖకు రూ.250కోట్లు మాత్రమే కేటాయించారని, శ్రీపాదం, అచ్యుతం నిర్మాణానికి రూ.418కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారన్నారు. మరి బడ్జెట్లో ఇంజనీరింగ్ శాఖకు తక్కువ కేటాయింపు చేసి మిగిలిన నగదు గుత్తేదారుకు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. భవన నిర్మాణాల వెనుక భారీ కుట్ర దాగి ఉందని, 15 నుంచి 20శాతం కమీషన్ కోసమే కొద్దిపాటి నిర్మాణం మార్పులు చేసుకుంటే బాగుండే రెండు, మూడు సత్రాలను కూల్చుతున్నారని ఆరోపించారు. తన కుమారుడు ఎన్నికల్లో గెలుపొందడానికి కమీషన్ అవతారం ఎత్తారన్నారు. సమాచార హక్కు చట్టం టీటీడీకి వర్తించదని ఇంత పెద్ద స్థాయిలో కుట్ర చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే కుట్ర గురించి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగరాజు, తేజ, సుధాకర్, మధు, మనీ, సాగర్, తిరుమల నాయుడు, కన్నయ్య పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి: చెవిరెడ్డి


చెక్కు అందజేస్తున్న తుడా ఛైర్మన్

ప్రజాశక్తి-రామచంద్రపురం: మహిళ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తోందని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో లబ్ధిదారులకు ఆసరా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, ఎంపీడీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిని స్రవంతి, ఈవోపిఆర్‌డి దేవిక, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి ఢిల్లీరాణి పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడే వారికే గుర్తింపు ఉంటుందని టీడీపీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం ఆయన వడమాలపేట మండలం టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పార్టీని గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, ధనంజయనాయుడు, లక్ష్మీప్రసన్న, హైమావతి పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం దళిత వ్యతిరేకి: చింతామోహన్

ప్రజాశక్తి-సత్యవేడు: జగన్ ప్రభుత్వం దళితులకు పూర్తి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తూ వారిని అనచివేస్తోందని



మాజీ ఎంపీ చింతామోహన్ ఆరోపించారు. మండలంలోని మదనాంబేడు దళితవాడలో గురువారం 'మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, రాజేంద్ర నాయుడు, బాలాజీ నాయుడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: మండలంలోని కీలపూడి గ్రామంలో చింతామోహన్ పర్యటించారు. ఆయన వెంట తేజోవతి, ముకేష్ ప్రకాష్ రెడ్డి, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలు విడుదల


చెరువులో చేపలు వదులుతున్న అధికారులు

ప్రజాశక్తి-గూడూరుటౌన్: గూడూరు చెరువులో మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఏడీ రాజేష్, గూడూరు తహశీల్దార్ బాల లీలారాణిల చేతుల మీదుగా చేప పిల్లలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే మత్స్యకారుల జీవనోపాధి కొరకు ప్రభుత్వం కల్పించే రాయితీ ద్వారా చేప పిల్లలను విడుదల చేశామన్నారు. అక్రమాలకు తావు లేకుండా సొసైటీల ద్వారా చేపల పెంపకం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు రఘు, వరప్రసాద్, సంఘం ప్రెసిడెంట్ శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

బాలయపల్లి: మండలంలోని గొట్టికాడు చెరువులో సర్పంచ్ వెందోటి సుప్రజ ఆధ్వర్యంలో గురువారం చేప పిల్లలను విడిచిపెట్టారు. కార్యక్రమంలో వీఆర్ఓ శ్రీనివాసులు, సొసైటీ సభ్యులు చెంచయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వెలంపాడు పాఠశాలలో వాచ్‌మెన్ వివాదం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మండలంలోని వెలంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వాచ్‌మ్యాన్ ఉద్యోగ వివాదం నెలకొంది. ఈ పాఠశాలలో చింతల పుల్లయ్య అనే వ్యక్తి వాచ్ మ్యాన్‌గా విధులు నిర్వర్తించే వాడు. అయితే ఆయన ఈ నెల 5వ తేదీ అనారోగ్యంతో మృతి చెందాడు. పుల్లయ్య అనారోగ్యం బారిన పడటంతో ఆయన స్వయానా సోదరుడు చింతల భాస్కర్ వారం రోజుల పాటు విధులకు హాజరయ్యారు. పుల్లయ్య మృతి చెందిన తరువాత కూడా భాస్కర్ విధులకు వెళ్లాడు. పాఠశాల వారు బాస్కర్ ఫోటో రిజిస్టరులో అతికించి విధులకు హాజరు అయినట్లు సంతకాలు కూడా చేయించుకున్నారు. అయితే ఈ ఉద్యోగంపై స్థానికంగా ఉన్న అధికార పార్టీ నేతల కన్ను పడింది. తమ పార్టీకి చెందిన వారిని పాఠశాల వాచ్‌మ్యాన్‌గా నియమించుకోవాలని ప్రణాళిక రచించారు. ఇందులో భాగంగా అధికార పార్టీకి చెందిన ఓ నేత నుంచి విద్యాశాఖ అధికారులకు ఫోన్ చేయించారు. భాస్కర్‌ను వాచ్‌మ్యాన్‌గా నియమించకూడదని ఆదేశించారు. వారి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు భాస్కర్‌ను విధులకు రాకూడదని ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల మెజార్టీ అభిప్రాయం మేరకు వాచ్‌మ్యాన్ నియమిస్తామని చెప్పారు. అందుకు భాస్కర్ అంగీకరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ మంది భాస్కర్‌కు అనుకూలంగా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీ నేతలు పాఠశాల వాచ్‌మ్యాన్ ఉద్యోగం విషయం పెండింగ్‌లో పెట్టించారు. ఇలా చేయడం చాలా అన్యాయమని వెలంపాడు వాసులు అంటున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి వెలంపాడు ఉన్నత పాఠశాలలో వాచ్‌మ్యాన్ నియామక సమస్య పరిష్కరించాల్సి ఉంది.

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 29వతేదీ నుంచి 31వ తేదీ వరకు ఏపీ విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆరి) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్/ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఎపిఎస్ పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఈనెల 29, 30, 31వ తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తర్వాత మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వినియోగదారులు, అభ్యంతరదారులు ఏపీఆర్‌సి లింకు ద్వారా వీక్షించవచ్చని తెలియజేశారు. ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతరదారులు తమకు సమీపంలోని ఎపిఎస్పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుంచి గానీ, లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి గానీ పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు/ అభ్యంతరాలు / అభిప్రాయాలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

'చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అభం శుభం తెలియని బాలుడి ప్రాణాలు బలిగొన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గురవయ్య డిమాండ్ చేశారు. శ్రీచైతన్య స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఎంఎంసీ కండ్రిగకి చెందిన రెండు సంవత్సరాల (హేమాద్రి) బాలుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈవో భువనేశ్వరికి వినతిపత్రం అందజేశారు. స్కూల్‌వ్యాన్‌కి ఎఫ్‌సి ఉందో లేదో కూడా అనుమానాలు ఉన్నాయని గురవయ్య అన్నారు. వ్యాన్ డ్రైవర్‌తో పాటు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థల గుర్తింపు


వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలుడి కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేయాలని కోరారు. కార్యదర్శి సురేష్, గురు ప్రసాద్, శివ సాయి, వెంకటాద్రి, కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన క్యాట్ ఒలంపియాడ్ టెస్ట్ పరీక్షలో తిరుపతి బైరాగిపట్టెడలోని శ్రీ చైతన్య



ఐపిఎల్ బ్రాంచ్ విద్యార్థులు 94మంది ఘన విజయం సాధించారని ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను, మెరిట్ సర్టిఫికెట్లను అందించామన్నారు. ఏజిఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని వివిధ పోటీ పరీక్షల్లో రాణించాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏవో రవిబాబు, డీన్ శివరాజు, ఐపీఎల్ ఇన్చార్జ్ కృష్ణమూర్తి, ఒలంపియాడ్ ఇన్చార్జ్ వివి రెడ్డి, సివిల్స్ ఇంచార్జ ఆముక్త పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు సర్వే

- స్పందించిన అధికారులు


సర్వే చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పుత్తూరు రూరల్ మండలం రంగుంట యానాది కాలనీలో శ్మశాన వాటికకు అధికారులు గురువారం సర్వే చేపట్టారు. సచివాలయ సర్వేర్‌తో కలిసి వీఆర్‌వో సర్వే చేశారు. హద్దులు చూపించి స్థలానికి విముక్తి కలిగించి శ్మశానాన్ని ఏర్పాటు చేయాలని దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య కోరారు. కార్యక్రమంలో సుశీల, గిరి, బాలయ్య, కన్నెమ్మ, నాగరాజు,లక్ష్మమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి శంకుస్థాపన


శంకుస్థాపనలో మంత్రి ఆర్‌కే రోజా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని కార్వేటినగరం రోడ్డు అంబేద్కర్ సర్కిల్ వద్ద సొరకాయలస్వామి ఆలయ పున:నిర్మాణానికి గురువారం మంత్రి ఆర్‌కే రోజా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్, మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్‌లు జయప్రకాష్, శంకర్, కౌన్సిలర్‌లు నరసింహరావు, వనిత తదితరులు పాల్గొన్నారు.

బర్డ్ ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం



ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్ స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ తరపున వారి ప్రతినిధి తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర గురువారం బర్డ్ ట్రస్టుకు 11 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంత గహంలో జేఈవో సదా భార్గవికి దాత అందజేశారు.

విద్యార్థులకు రంగవల్లుల పోటీలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని గొల్లపల్లిలో సౌజన్యరెడ్డి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ దానం జయలక్ష్మి తెలిపారు. రంగవల్లి పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతలు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, మధురవాణి, గౌతమి, మంజుల, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ కమిటీ ఏర్పాటు


నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-గూడూరుటౌన్: పట్టణంలోని రైతు బజార్ నూతన కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఎం.శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. నూతన కమిటీలో అధ్యక్షులుగా జోగి.శివకుమార్, ఉపాధ్యక్షులుగా ఖాదర్‌బాషా, కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి కే.సుధాకర్, ట్రెజరర్ ప్రమీల, సభ్యులుగా 14 మందితో కమిటీ ఏర్పాటు చేశారు.



పోలీసు కవాత్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ వై.రిషాంత్ రెడ్డి పరిశీలించారు. గురువారం చిత్తూరు జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ పెరేడ్ గ్రౌండ్‌లో 75వ గణతంత్ర దినోత్సవం పురష్కరించుకొని పెరేడ్ రిహార్సల్ నిర్వహించడం జరిగింది. ఈ పెరేడ్ రిహార్సల్‌కు ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ నిర్వహణను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ సంతప్తి వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథులు హాజరు, సీటింగ్, జాతీయ పతాక ఆవిష్కరణ, జాతీయ జెండాకు గౌరవ వందనం చేయడం, పరిశీలన వాహనంపై వెళ్లి పరేడ్ పరిశీలించడం, తదితర అంశాలపై రిహార్సల్ చేయించారు. పెరేడ్‌లో సివిల్, ఏ.ఆర్. హోంగార్డ్స్, ఎన్‌సిసి, స్కాట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ పార్టీసభ్యులు పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పెరేడ్‌ను చాలా చక్కగా ప్రదర్శించారని 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీప్రదర్శనతో ప్రజలను అలరించాలని తెలిపారు.

జిల్లా ఉత్తమ ఏఈఆర్‌ఓగా అరుణ



జ్ఞాపికను అందుకుంటున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ఉత్తమ ఏఈఆర్వోగా నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రశంసాపత్రం, మెమెంటో అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఏఈఆర్వో గా ప్రశంసాపత్రం, మెమెంటోను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్, జేసీ పి.శ్రీనివాసులు చేతుల మీదుగా అందుకున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ- 2024 కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్వీప్ కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, వార్డు కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ నగరంలో పెద్దఎత్తున ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమాలపై ఆటోలు, నగరపాలక సంస్థ చెత్త సేకరణ ఆటోలు, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా విస్తతంగా అవగాహన కల్పించారు. కమిషనర్ స్వయంగా వెళ్లి డోర్ టు డోర్ తనిఖీలు చేపట్టారు. సూపర్వైజర్ అధికారులను, బిఎల్‌ఓలను సమన్వయం చేసుకొని ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఫలితంగా తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు కషి చేశారు. ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్‌లకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

జిల్లా ఉత్తమ తహాశీల్దార్‌గా రవికుమార్

కార్వేటినగరం: జిల్లా ఉత్తమ తహాశీల్దార్‌గా రవికుమార్ జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా గురువారం అవార్డును అందుకున్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలోను రెవెన్యూ సమస్యల పరిష్కారంలోను అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి సకాలంలో పూర్తిచేయడం వల్లే జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నాని తెలిపారు.

